# ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

2 లో..

- రికార్డులను పరిశీలించిన కలెక్టర్
- నూతన వైద్య కళాశాల పనులను వెంటనే పూర్తిచేయాలి
- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :* నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రసూతి, ప్రధాన ఆసుపత్రులను, నూతన వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మంగళ వారం సందర్శించి పరిశీలించారు.


# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 26, ఏప్రిల్ 2023 | 8 పేజీలు


## తొమ్మిదేళ్ల పాలనలో అభివృద్ధి సాధించిన

# బీఆర్ఎస్



మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

2 లో..

- బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు
- ఊరూ వాడల గులాబీ జెండాల పండుగ
- నిర్మల్ పట్టణంలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన మంత్రి



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* ఈనెల 27వ తేదిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకుని పట్టణంలోని దివ్యా గార్డెన్‌లో మంగళవారం నిర్మల్ నియోజక వర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభను నిర్వహించారు. సభా ప్రాంగణంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్‌రెడ్డి ఆవిష్కరించారు.



## జిల్లాలో వడగళ్ల....

# వాన బీభత్సం

- చాలా ప్రాంతాల్లో దెబ్బతిన్న వరి, మామిడి, మొక్కజొన్న

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని చాలా ప్రాంతాల్లో వడగళ్ల వాన భీభత్సాన్ని సృష్టించింది. ఈ అకాల వర్షంతో వరి, మొక్కజొన్న, పత్తి, నువ్వుపంట, మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. నిర్మల్ జిల్లాలోని తానూర్, దిలావర్‌పూర్ మండలాల్లో వరి పంటకు తీవ్ర నష్టం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలోని తలమడుగు మండలంలో సుంకిడి, నందిగామ, కొత్తూరు, తలమడుగులతో పాటు బోథ్ నియోజకవర్గంలోని మొక్కజొన్న పత్తి, నువ్వుల పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగించింది.



వివరాలు 2 లో..

## అడుక్కుంటేనే

# హక్కులు..!

2 లో..



- కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో నిరసనలపై నిషేధం
- అధికార పార్టీకి అనుకూలం అని ఒకరు, ప్రతిపక్షమైన ప్రశ్నించరు మరొకరు
- యజమాన్యం, సొంత ప్రయోజనాలకే పెద్ద పీట
- బలహీన పడిపోతున్న నాలుగో స్తంభం



## పంట నష్టం పూర్తి వివరాలతో నివేదిక

# రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

8లో...

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులు, పంట నష్టం వివరాలతో పూర్తి స్థాయిలో నివేదిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను అన్నారు. మంగళవారం కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, ఉద్యానవన అధికారి ఉదయ్‌కుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎ.ప్రేమ్ కుమార్‌తో కలిసి వ్యవసాయ, విస్తరణ, ఉద్యానవన శాఖల అధికారులతో పంట నష్టం నివేదిక రూపకల్పనపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

## నడి రోడ్డుపై యువకుడి

# దారుణ హత్య



2 లో..

**యువతికి అసభ్యకరమైన మెసేజ్‌లు చేశాడని ఆగ్రహం**

బండరాళ్లతో మోది హతమార్చిన యువతి కుటుంబ సభ్యులు

# తొమ్మిదేళ్ల పాలనలో అభివృద్ధి సాధించిన బీఆర్ఎస్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

**మొదటిపేజి తరువాయి :** అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి, తెలంగాణ అమర వీరుల స్థూపానికి మంత్రి నివాలులు అర్పిం చారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ తొమ్మిదేళ్ల టీఆర్ఎస్ పార్టీ పాలనలో సాధించిన ప్రగతిని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ మోకాలడ్డుతున్న తీరును ఎండగట్టారు. బీఆర్ఎస్ పార్టీ సాధించిన ప్రగతితో పాటు బీజేపీ వైఫల్యాలపై తీర్మాణాలను ప్రవేశపెట్టి కరతాళధ్వనులతో వాటిని ఆమోదించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, అందుకు ప్రతీ ఒక్క కార్యకర్త తమ బాధ్యతగా భావించాలన్నారు. రానున్న ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ పట్ల కక్షపూరితగా వ్యవహరిస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వ తీరును మంత్రి ఎండగట్టారు. ఉమ్మడిపాలనలో తెలంగాణ ప్రజలు ఎన్నో



ఇబ్బందులు పడ్డారని, స్వరాష్ట్రంలో వాటిని అధిగమించి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నామని తెలిపారు. మహారాష్ట్రలో కూడా సీఎం కేసీఆర్ సభలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వెల్లడించారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ రాష్ట్రం ఇంత అభివృద్ధి చేపడుతుంటే మానవ వనరులు, సహజ వనరులు పుష్కలంగా ఉన్న భారతదేశం కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఆ పార్టీ ఈ పార్టీ అని చివరకు మతతత్వ పార్టీ బీజేపీలో చేరాడని ఎద్దేవచేశారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకునే బీజేపీ దేశానికి తెలంగాణకు చేసిందేమీ లేదని స్పష్టం చేశారు.

**తీర్మాణాలివే..**

వ్యవసాయం, రైతు సంక్షేమం, సామాజిక భద్రత, వివిధ రకాల పెన్షన్లు, బీసీ సంక్షేమం ,గిరిజన సంక్షేమం, మహిళా సంక్షేమం, దళిత సంక్షేమం, విద్య, వైద్యం, ఉపాధి కల్పన, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, మైనార్టీ సంక్షేమం, ఉపాధిహామీ, తొమ్మిదేళ్లలో నిర్మల్ నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధి, ధరల పెరుగుదల మోదీ ప్రభుత్వ వైఫల్యం, మోటార్లకు మీటర్లు, బీఆర్ఎస్ పార్టీ నిర్మాణం, సీఎం కేసీఆర్ సారథ్యంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుతో కొత్త సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకోవడం లాంటి పలు తీర్మాణాలు చేశారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యలయంతోపాటు పలు వాడల్లో మంత్రి అల్లోల బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. బుల్లెటు బండిపై మంత్రి పట్టణమంతా కలియతిరుగుతూ గులాబి జెండాలను ఎగురవేసి పార్టీ శ్రేణుల్లో జోష్ నింపారు.

# అడుక్కుంటేనే హక్కులు..!

*ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:*

**మొదటిపేజి తరువాయి :** (సమాజంలో మీడియా స్వేచ్ఛకు, జర్నలిస్టుల హక్కులకు ప్రమాదం ఏర్పడుతోంది. జర్నలిస్టులు ఐక్యతతో అప్రమత్తంగా ఉండాలి. తెలంగాణలో దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులు పోరుబాట పెట్టాల్సిన తరుణం ఆసన్నమైంది. కులాల పేరా, వర్గాల పేరా విడిపోతే మన ఉనికికి మనమే బలహీన పరుచుకుంటాం.)

కొట్లాడు తెచ్చుకుంటున్నా జర్నలిస్టుల హక్కుల కోసం ప్రశ్నించడం నేరమైపోతుంది. వర్కింగ్ జర్నలిస్టుల అందరికి ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ నేటికీ అమలుకు నోచుకోలేదు. జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడాల్సిన సంఘాలు సైలెంట్ అయిపోయాయి. అధికార పక్షాన్ని ఆకాశానికి ఎత్తే సంఘం విలేకరుల సమస్యలను పట్టించుకోకపోగా, అధికార పార్టీపై అక్కసు వెలగక్కే సంఘాలు తమ ప్రయోజనాల దృష్ట్యా గట్టిగా ప్రశ్నించలేకపోతున్నాయి. ప్రధాన జర్నలిస్టు యూనియన్‌లపై తీవ్ర అసంతృప్తి పెంచుకున్న కొందరూ విలేకరులు విడిపోయి ప్రత్యేక (కుల) సంఘాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఐక్యంగా ఉండి పోరాడాల్సిన విలేకరులు వర్గాలుగా విడిపోయి బలహీ నమైపోతున్నారు.

**విలేకరులను విడగొట్టి ఐక్యతను దెబ్బతీస్తున్నారు..**

ఐక్యంగా ఉన్న విలేకరులను విడగొట్టి యూనియన్‌లను విచ్ఛిన్నం చేయడానికి అధికార పార్టీలో కుట్ర జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి. దళిత విలేకరులకు శిక్షణ తరగతుల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో రెండు రోజులు సమావేశాలు నిర్వహించి అనేక ఆశలు చూపారు. దళిత జర్నలిస్టులను ఆదుకుంటామని, ఇండ్లు,



ఇండ్ల స్థలాలు కేటాయించడంతో పాటు దళిత బందు ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటామని సమావేశాల్లో నేతలు చెప్పడంతో ఆయా వర్గాలకు చెందిన జర్నలిస్టులు ప్రత్యేక (కుల) సంఘాలు పెట్టుకొని అధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్నారు. ఈలాగైనా వారు లబ్ధి పొందుతున్నారా అంటే అదీలేదు. హామీలు ఇవ్వడమే తప్పా అమలు మా పరిధిలో లేదంటూ పలువురు నాయకులు విలేకరులకు ముఖం చాటేస్తున్నారు.

**సమస్యల పరిష్కారానికి పోరాటాలేవి..?**

ప్రధాన జర్నలిస్టు సంఘాలలో ఒకటి రెండు తప్పా విలేకరులకు మీకు మేమున్నామంటూ ముందుకు వచ్చింది లేదు. యూనియన్



నాయకులు కొందరూ వారు పని చేస్తున్న పత్రిక యాజమాన్యం ప్రయోజనాలు దెబ్బతింటాయని, మరికొందరు అధికార పార్టీతో ఆర్థిక ఒప్పందం కుదిరించుకొని ప్రశ్నించడానికి వెనుకంజ వేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే వారిపై పగబట్టిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదైనా ముఖ్యమంత్రి దయతలచి ఇస్తే తప్పా కొట్లాడి హక్కులు సాధించుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇలాంటి పరిస్థితిలో జర్నలిస్టు యూనియన్‌లు బలంగా ఉండాలి. స్వప్రయోజనాలకు పక్కన పెట్టి విలేకరుల కోసం పోరాడే నాయకత్వాన్ని ఎంచుకోవాలి. కొందరి స్వార్థం వలన యూనియన్‌లు బలహీన పడకూడదూ. ఏ సమయంలో ఉన్న ఇంటి గెలిచి రచ్చగెలవడమే మనముందున్న సవాళ్లు.

# అతిథి అధ్యాపకుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

## సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఆరు నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని,ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి,వేతనాలు చెల్లించేలా కృషి చేయాలని జిల్లా ప్రభుత్వ కళాశాలల అతిథి అధ్యాపకుల పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కోరారు.ఈ మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని అతిథి అధ్యాపకులు కలిసి వినతిపత్రం సమర్పించగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.అతిథి అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి,సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కళాశాల విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్‌తో జీవన్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు.వేతన బకాయిలు చెల్లింపు జాప్యంతో అతిథి అధ్యాపకులు పడుతున్న కష్టాలను వివరించారు.



**అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.....**

కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా విద్యా ర్థులకు బోధన సేవలు అందిస్తున్నా, వేతనాల చెల్లింపులో నిర్లక్ష్యం తగదన్నారు.ఆరునెలల వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో అతిథి అధ్యాపకులు దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. బోధన వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న అతిథి అధ్యాపకులకు నెలల తరబడి వేతనాలు విడుదల చేయకపోతే బతికేదెలా అని ప్రశ్నిం చారు. అతిథి అధ్యాపకులకు ఫిక్స్డ్ వేతనం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో జగిత్యాల జిల్లా అతిథి అధ్యాపకుల సంఘం నాయకులు ఈ.రమేష్, ఎం.ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్

# ఆకస్మిక తనిఖీలు

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*



**మొదటిపేజి తరువాయి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రసూతి, ప్రధాన ఆసుపత్రులను, నూతన వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మంగళవారం సందర్శించి పరిశీలించారు. ప్రసూతి ఆసుపత్రిలోని వివిధ క్లబ్‌లను తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చేవారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో నిర్మితమవుతున్న వైద్య కళాశాలను సందర్శించి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. జూన్ చివరి వరకు అన్ని బ్లాకులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నడి రోడ్డుపై యువకుడి దారుణ హత్య

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*


**మొదటిపేజి తరువాయి :**మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ప్రేమ పేరుతో వేధిస్తున్నాడంటూ యువతి కుటుంబ సభ్యులు నడిరోడ్డుపై ముష్క మహేష్(25) అనే యువకుడిని బండరాళ్లతో మోది హతమార్చారు. అందరూ చూస్తుండగానే చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇందారం గ్రామానికి చెందిన ముష్క మహేష్ అదే గ్రామానికి చెందిన మహిళ ఇద్దరూ ప్రేమించుకున్నారు. వీరి ప్రేమ ఇంట్లో అంగీకరించక యువతికి గత సంవత్సరం వేరే వ్యక్తితో వివాహం జరిపించారు. ఐతే యువతిని మరిచిపోలేని మహేష్ యువతితో ప్రేమలో ఉన్న సమయంలో తీసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వేశాడు. యువతి భర్తకు సైతం పంపాడు. ఈ చర్యపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మహేష్ జైలుకు సైతం వెళ్లివచ్చాడు. ఇదిలా ఉండగా యువతిని పెళ్లి చేసుకున్న వ్యక్తి అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ క్రమంలో యువతి కుటుంబ సభ్యులు మహేష్‌పై కక్ష పెంచుకున్నారు.

**- చేతులు కాళ్లు కట్టేసి బండలతో తలపై బాది...**

తమ కూతురు జీవితం బుగ్గిపాలు చేశాడని రగిలిపోతున్న యువతి కుటుంబ సభ్యులు మహేష్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. మంగళవారం ఉదయం బైక్‌పై వెళ్తున్న మహేష్‌ను అడ్డుకున్నారు. అదుపుతప్పి కిందపడిపోగానే కాళ్లు చేతులు కట్టేసి అందరూ చూస్తుండగానే నడిరోడ్డుపై బండరాయితో కొట్టి చంపేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో జైపూర్ ఏసిపి నరేంధర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ త్వరలో ఈ సంఘటన వివరాలు వెళ్లడిస్తామని తెలిపారు. ఎంతటి వారైన కఠినంగా శిక్షిస్తామని ఆయన పేర్కొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వడగళ్ల వాన భీభత్సం

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*



**మొదటిపేజి తరువాయి** :పంటనష్టంతో పాటు ప్రాణనష్టం కూడా సంభవించింది. ఖానాపూర్ మండలం లోని రాజురా గ్రామ సమీ పంలో మేకల కాపరి పాత కుంట మోహన్ అనే యువకుడు పిడుగు పాటుతో మరణించాడు. కడెం మండ లంలో వడగండ్ల వాన వల్ల మామిడి తోటకు నష్టం వాటిల్లింది. నష్టాన్ని భరించే శక్తిలేకపోవడంతో రైతు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈదురుగాలులతో కురిసిన వడగళ్ల వానతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అధికారులు వెంటనే స్పందించి నష్టపోయిన పంటలను సర్వేచేసి రైతులకు పంటనష్టపరిహారం అందించేలా కృషిచేయాలని రైతులు వేడుకుంటున్నారు.

# నూతన పర్యావరణ పరిరక్షణ నియామవాళి ఉపసంహరించుకోవాలి

**- ఉట్నూర్ ఐటీడీఏకి రెగ్యులర్ పీఓను నియమించాలి**
**- టీఏజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలకు అడవి నుంచి దూరం చేసే విధంగా ఉన్న నూతన పర్యావరణ పరిరక్షణ నియామవళి ఉపసహరించుకోవాలని, ఉట్నూర్ ఐటీడీఏకి రెగ్యులర్ పీఓను నియమించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో టీఏజీఎస్ జిల్లా రెండవ మహాసభలు జరిగాయి. ముందుగా జిల్లా అధ్యక్షులు ఆత్రం కిష్టన్న జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరై రవికుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలను అడవుల నుంచి ఖాళీ చేసే విధంగా నూతన పర్యావరణ చట్టం తెచ్చి ఆదివాసీలకు ద్రోహం చేస్తుంది, ఆదివాసీలను అడవికి దూరం చేస్తే సహించేదన్నారు. ఉట్నూర్ కేంద్రంగా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసి గిరిజన విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన జిల్లా కమిటీ 25మందితో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఉయిక విష్ణు, ప్రధాన కార్యదర్శిగా రెండోసారి పూసం సచిన్ ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో సంఘం నేతలు ఆత్రం కిష్టన్న, బైరి సోమేష్, ఆత్రం తనుష్, లంకా రాఘవులు, ఆడ అర్జున్, పూసం గణేష్, దుర్వ రామ్‌చందర్, రాజు, మెస్రం సురేష్ పాల్గొన్నారు.

# వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వీవోఏల నిరసన

ముథోల్, ప్రభాతవార్త :



ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ ముథోల్ మండల కేంద్రమైన ఎంపిడివో కార్యాలయం ఎదుట వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మెలో వివోఏలు మంగళవారం వర్షంలోనే నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ఐకెపిలో పనిచేస్తున్న విఒఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగభద్రత కల్పించాలని అన్నారు. కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని, పీఆర్సీ అమలు చేయాలని, ప్రమాదబీమా 20 లక్షలు చెల్లించాలని, ఆరోగ్యబీమా 10 లక్షలు కల్పించాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతీనెల వేతనాలు వివోఏల వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని, వివోఏలపైన మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్‌హెచ్‌లకు విఏఆర్, అభయహస్తం డబ్బులు చెల్లించాలని, ఎహెచ్.విఒ లైవ్ మీటింగ్ రద్దుచేయాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏలు ఒమేష్, రమాదేవి, సునంద, పోశెట్టి, రాజు, ప్రతిమా పాల్గొన్నారు.

# వీవోఏల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తాం

**- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు మహేశ్వర్‌రెడ్డి**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా గత కొన్ని రోజులుగా వీవోఏలు సమ్మెచేస్తున్న విషయం తెలిసిందే. మంగళవారం రోజు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వీవోఏలకు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సీఎం కేసీఆర్



ఉద్యోగులపై వివక్షతను చూపుతున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ఐకేపీ వీవోఏలు వెట్టిచాకిరి చేస్తున్నప్పటికి వారికి చాలీచాలని జీతాలతో కుటుంబాలను వెళ్లదీస్తున్నారని పేర్కొన్నారు. మీ సమస్యల పరిష్కారానికి బీజేపీ అండగా ఉంటుందని ఆయన భరోసానిచ్చారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. సీఎం కేసీఆర్ అవినీతి పాలనను అంతంచేసేంత వరకు పోరాటం మరింత ఉధృతం చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. బీజేపీ పాలనలో ప్రతీ ఒక్కరూ సంతోషంగా ఉండే రోజులు వస్తాయని తెలిపారు. ఆయన వెంట బీజేపీ నాయకులు నాందేడపు చిన్ను, అయ్యన్నగారి భూమయ్య, తదితర నాయకులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**- ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి**

ముథోల్, ప్రభాతవార్త :



ముధోల్ నియోజకవర్గస్థాయి ప్రతినిధుల సభ

సమావేశం మంగళవారం ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ అవతరించి రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సభలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. నాయకులు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ప్రతీ పల్లెలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. స్వరాష్ట్రం ఏర్పాటైన తర్వాతనే సీఎం కేసీఆర్ వల్ల రాష్ట్ర అభివృద్ధి జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలనఉ చూసి మరోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను గ్రామల్లో ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

## ప్రకృతి వైపరీత్యం.. అన్నదాతలకు తీరని నష్టం

నిర్మల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లాలో సాయంత్రం సమయంలో మంగళవారం రోజు ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీనివల్ల రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఉంచిన వరిధాన్యంపై టార్పాలిన్ కవర్లు కప్పివుంచారు. అలాగే ఆరబెట్టిన ధాన్యంపై టార్పాలిన్ కవర్లు కప్పివుంచారు. ఈదురుగాలులతో వర్షం పడడంతో ధాన్యంపై కప్పిన కవర్లు గాలికి లేచిపోయాయి. దీంతో



వాలని రైతులు వేడు కుంటున్నారు.

ధాన్యం పూర్తిగా తడిసిపోయి నేలపాలయ్యాయి. ఇది చూసిన పలువురు రైతులు కంటతడి పెట్టుకున్నారు. ఈ అకాల వర్షంతో రైతులకు తీరని నష్టాలు మిగల్చాయని, ప్రభుత్వం తమను ఆదుకో

# నిర్మల్ వార్త

## ఆత్మకమిటి మాజీ చైర్మెన్ రాజిరెడ్డి కుటుంబానికి పరామర్శ

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ మాజీ ఆత్మ కమిటి చైర్మెన్ రాజిరెడ్డి మాతృమూర్తి మల్లవ్వ ఇటీవల స్వర్గస్తులయ్యారు. కాగా మంగళవారం రోజు వారి నివాసానికి ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ స్థానిక యువ నాయకులు, గిరిజన ముద్దుబిడ్డ బాధావత్ పూర్ణచందర్ నాయక్ వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట స్థానిక ఖానాపూర్ మండల పూర్ణ ఉవ సేన సభ్యులు, నాయకులు తదితరులు ఉన్నారు."లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు.

## బీఆర్ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు విశాల్ గూడే**

బేల, ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు విశాల్‌శ్రీ గూడే అన్నారు. మంగళవారం మండ లంలోని పాటన్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను రౌతు పుండలిక్ ఎగురవేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ మండల అధ్య క్షులు విశాల్‌గూడే మాట్లాడారు. కార్యక్రమంలో కార్యకర్తలు సునీల్ చామటే, మహిళా పార్టీ మండల అధ్యక్షురాలు షేక్ రుక్సా న, కనక సంతోష్, రాజు, శ్యామ్‌రావు, వార్డుమెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాసర అమ్మవారి ఓడి బియ్యం లెక్కింపు

ముథోల్, ప్రభాతవార్త :



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం రోజు ఓడిబియ్యం హుండీ లెక్కింపును ఆలయ అధికారులు నిర్వహించారు. హుండీలలో భక్తులు సమర్పించిన ఓడిబియ్యం వివరాలను అధికారులు వెల్లడించారు. ఓడిబియ్యం 36.5 క్వింటాళ్లు, ఎండ కొబ్బరి 165.5 కిలోలు, బరడి పోకలు 15 కిలోలు, పసుపుకొమ్ములు 28.5 కిలోలు, బాదం 09 కిలోలు, ఖర్జూర పండ్లు 30.5 కిలోలు సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, వాగ్దేవి సొసైటి సిబ్బంది పాల్గొన్నారు.

# నెన్నెల మండలంలో సీపీఐ ప్రజా పోరు యాత్ర

బెల్లంపల్లి, ప్రభాతవార్త





నెన్నెల మండలం మైలారంలో ప్రజాపోరు యాత్ర ప్రారంభించిన సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ప్రజా పోరు యాత్రకు నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ నేతృత్వంలో 8వ రోజు కొనసాగుతుంది. వీరితో పాటు ప్రజాపోరు యాత్ర దళసభ్యులు డి.ఆర్ శ్రీధర్, బొంతల లక్ష్మీనారాయణ, అక్కపల్లి బాపు, దాడి గట్టయ్య, పోతుల లింగయ్య, బండారి శంకర్, స్వామిదాస్, వీరి ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర కొనసాగుతుంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ది కొరకు సిపిఐ చేస్తున్న ప్రజాపోరు యాత్రను ప్రజలు ఆదరించాలని కోరారు. దేశంలో బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానలపై ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజేపికి వ్యతిరేకంగా చేస్తున్న ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయండి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి, బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి గోదావరి నీరు అందించాలి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలి. అర్హులైన వారందరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు, మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కాదండి సాంబయ్య, పార్టీ ప్రజాసంఘాల నాయకులు శీలం చంద్రయ్య, ఎగుడ మొండి, మారపెల్లి రావి, ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు,

# ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం

**-శ్రీరాంపూర్ జియం బి. సంజీవ రెడ్డి**

**-మెరిట్ స్కాలర్ షిప్ చెక్కులు అందజేత**

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి అన్నారు. మంగళవారం జియం కార్యాలయంలో ఉన్నత చదువులు చదువుతున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు మెరిటన స్కాలర్‌షిప్‌లను అందజేయడం చాలా సంతోషకరమని అన్నారు. మెరిట్ స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థులు చదువుల్లో రాణించి, ఉన్నత స్థాయికి చేరి, సింగరేణి సంస్థకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు దేశ, విదేశాలలో వివిధ హోదాలలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించడం చాలా హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జియం త్యాగరాజు, డిజియం(పర్సనల్) పి.అరవిందరావు, డిజియం(సివిల్) శివరావు, ఏరియా రక్షణ అధికారి శ్రీధర్, డిజియం(ఏరియా వర్క్‌షాప్) చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ మురళీమోహన్, పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్, సీనియర్ పిఓలు కాంతారావు, ప్రకాష్ రాజ్, సీనియర్‌పిఓ ప్రోగ్రామర్ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ కార్యాలయ పిట్ కార్యదర్శి పివి రావు తదితరులు పాల్గొన్నారు.

# వినోద్ నాయక్ సంఘీభావవీవోఏల దీక్షకు వినోద్ నాయక్ సంఘీభావం

ఖానాపూర్, ప్రభాతవార్త :



తమ డిమాండ్ల పరిష్కారం కోసం గత ఏడు రోజులుగా దీక్ష చేస్తున్న వీవోఏలకు ఖానాపూర్ కాంగ్రెస్ నాయకుడు వినోద్ నాయక్ మంగళవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పీఆర్సీ అమలు చేయాలని, ప్రమాదబీమా 20 లక్షలు చెల్లించాలని, ఆరోగ్యబీమా 10 లక్షలు కల్పించాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతినెల వేతనాలు వివోఏల వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని, వివోఏలపైన మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్‌హెచ్‌లకు వివిఎస్ఆర్, అభయహస్తం డబ్బులు చెల్లించాలని, ఎహెచ్.విఓ లైవ్ మీటింగ్ రద్దుచేయాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతునిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుర్గం మల్లేష్, సీనియర్ నాయకులు మత్తె రమేష్ కృష్ణనాయక్, సంతోష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ర్యాలీని చూసి మంత్రికి వణుకు పుట్టింది

**- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు మహేశ్వర్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో నిన్న జరిగిన భారీ బీజేపీ ర్యాలీని చూసి నిర్మల్ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి వణుకుపుట్టిందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంత్రి చేసిన వ్యాఖ్యలపై మహేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అహంకారంతో నిర్మల్ ప్రజలను మంత్రి అవమానిస్తున్నారని అన్నారు. బీజేపీ, తనపై ఉన్న అభిమానంతో ర్యాలీకి వచ్చారే తప్పా మందుకు ప్రలోభపడి రాలేదని తెలిపారు. ర్యాలీకి వచ్చిన యువతను మంత్రి అవమానించిన్లేనని మండిపడ్డారు. మద్యం పోసి మందిని జమచేసుకునే సంస్కృతి మహేశ్వర్‌రెడ్డికి రాజకీయ చరిత్రలోనే లేదన్నారు. వేలాదిగా వచ్చిన బీజేపీ శ్రేణులను, యువత ర్యాలీని చూసి మంత్రికి వణుకు పుట్టిందని, అందుకే మంత్రికి భయమేస్తుందని ఎద్దేవచేశారు. ఇది కేవలం ట్రైలర్ అని, మంత్రికి అసలైనా సినిమా ముందు ముందు చూపిస్తామన్నారు. త్వరలోనే మంత్రి అవినీతి అక్రమాలను బయటపెట్టి ప్రజా కోర్టులో నిలబెడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాందేడపు చిన్ను, దిలావర్‌పూర్ సర్పంచ్ వీరేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మంచిర్యాల వార్త

# ఐకేపీ వీవోఏల సమ్మెకు మద్దతు తెలిపిన బీజేపీ నాయకులు

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండల కేంద్రంలో ఐకేపీ వీవోఏలు చేస్తున్న సమ్మెకు మంగళవారం రోజు సారంగాపూర్ మండల బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు సామల వీరయ్య మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని, అందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా పరిగణిస్తామని చెప్పిన కేసీఆర్ నేడు 17 వేల పైచిలుకు వివోఏలను అరిగోస పుచ్చుకుని, కనీస వేతనం ఇవ్వకపోవడం దారుణమన్నారు. వెంటనే వారి డిమాండ్లను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వైశాలి తిరుమల చారి, మండల ఉపాధ్యక్షులు శేఖర్‌గౌడ్, బీజేపీ నాయకులు కాల్వ నరేష్, మలక్ చించోలి, ఉప సర్పంచ్ గంగాధర్, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మునిమానుకల లక్ష్మణ్, నర్సయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మలేరియా అవగాహన ర్యాలీ

బెజ్జూర్ ,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబడి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మలేరియా వ్యాధికి రక్త పరీక్షలు మరియు మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నదని ఇవన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి రేణుక, ఎల్‌టి దిలిప్‌కుమార్, సునిత, సైదమ్మ, మేఘన, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్ పంప్ జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం 1983-92వ సంవత్సరం 8వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది విద్యార్థులు హాజరై తమకు పాఠాలు చెప్పించిన గురుకులను సన్మానించారు. ఈ సందర్భంగా నృత్యాలు చేసి పాతజ్ఞాపకాలను గురు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి, రమేష్, రాజేశ్వర్‌రావు, పూర్ణచందర్‌రావు, రామరాజు, ముకుందం, పూర్వ విద్యార్థులు దీక్షిత్, సంతోషి, రవి,పురుషోత్తం, అనిత, సరస్వతి, రేణుక, ముక్తేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**-మాజీ ఎమ్మెల్సీ, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జి నారదాసు లక్ష్మణరావు**

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*







భారత రాష్ట్ర సమితి పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్సీ, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జి నారదాసు లక్ష్మణరావు అన్నారు. మంగళవారం సిర్పూర్ నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం బీఆర్ఎస్ పార్టీ కేసిఆర్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలనే దృఢమైన సంకల్పంతో అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన ఘనత సీఎం కేసిఆర్‌దే అన్నారు. పేదింటి ఆడబిడ్డల కోసం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, రైతులకు అండగా ఉండేందుకు రైతుబంధు, రైతుభీమా పథకాలను అమలు చేశారని అన్నారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించి ఎక్కడ అభివృద్ధి చేయలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావం తర్వాతనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని, మైనార్టీ సంక్షేమం కోసం మైనార్టీ గురుకులాలు స్థాపించి విద్యాభివృద్ధికి కృషిచేశారని తెలిపారు. ఇంటింటా తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేశారని , అంతర్‌రాష్ట్ర వంతెన నిర్మాణంతో ప్రజలకు దూరభారం తగ్గిందని అన్నారు. దీంతో రైతుల భూములకు ధరలు పెరగడంతో పాటు ఇబ్బందులు దూరమయ్యాయని అన్నారు. వయోభారంతో బాధపడుతున్న వారికి ఆసరా పింఛన్‌లతో అండగా నిలుస్తు 57 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్‌లు మంజూరు చేసిన ప్రభుత్వం తెలంగాణ అని అదే విధంగా సీఎం కేసిఆర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించి దళితులకు అండగా నిలిచారని వారు ఆర్థికంగా ఎదిగేందుకు దళిత బంధు పథకాన్ని అమలు చేశారని అన్నారు. అనంతరం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలో అనేక నిధులు కేసిఆర్ హయాంలోనే మంజూరయ్యాయని, వంతెన నిర్మాణాలు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, రైతుబంధు, మిషన్ భగీరథ, ఆసరా పింఛన్‌లు అనేక సంక్షేమ పథకాల కోసం 1670,88,51,066 కోట్ల రూపాయలను ఖర్చుచేసి అభివృద్ధి చేశామని అన్నారు. సంక్షేమం కోసం మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. గూడెం వంతెన నిర్మాణం చేపట్టి ఇరురాష్ట్రాల ప్రజలకు దూరభారం తగ్గించడం జరిగిందని అదే విధంగా అక్కడి భూములకు అదిక ధరలకు పలుకుతున్నాయని అన్నారు. రైతులకు వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇస్తున్నారని పేదింటి ఆడ బిడ్డల పెళ్ళిళ్ల కోసం కానుకగా 1లక్ష116 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కాసం శ్రీనివాస్, కోనేరుచారిటబుల్ ట్రస్టు చైర్మన్ కోనేరు వంశీ, ఆయా మండలాల జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు, విత్తన దుకాణాలను తనిఖీ చేసిన వ్యసాయాధికారి


*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండలంలోని పలు విత్తనాలు, ఎరువుల విక్రయ దుకాణాలను మంగళవారం మండల వ్యవసాయాధికారి రామకృష్ణ తనిఖీ చేశారు. విత్తనాల, ఎరువుల నాణ్యతను పరిశీలించి రిజిస్టర్‌లను పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందు బాటులో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు, ఎరువుల దుకాణ యజమానులు బిల్లు బుక్, స్టాక్ రిజిస్టర్‌లో విత్తనాలు కొనుగోలు చేసే రైతుల సంతకాలు తప్పకుండా చేయించుకోవాలని, ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు తప్పకుండా బిల్లు ఇవ్వావాలని సూచించారు. దుకాణాల్లో రైతులకు కనిపించే విధంగా స్టాక్ బోర్డుని పెట్టాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌కి రైతులకు కావల్సిన విత్తనాలు అంటుబాటులో ఉంచాలని, దళారులు ఎవరైనా గ్లైసిల్ విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయశాఖ అధికారులకు గానీ, పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలని తెలిపారు. విత్తన, ఎరువుల డీలర్లు తమ లైసెన్స్‌లు తప్పకుండా రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో ఎలాంటి సమస్యలు ఉన్న వ్యవసాయశాఖ అధికారికి సమాచారం ఇవ్వాలని అన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*రెబ్బెన ,ప్రభాతవార్త :*



బీజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మనువాద విధానాలు అవలంభిస్తు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నారని సీపీఐ మండల కార్యదర్శి దుర్గం రవీందర్ ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని గోలేటి గ్రామంలో ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందన్నారు. నల్ల చట్టాలు తీసుకొస్తు కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు చుక్కలనంటుతున్నాయని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు అదుపులో లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగం పెరిగిందని, ఉద్యోగాలు భర్తీ చేయడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పాలకులకు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భోగే ఉపేందర్, పట్టణ కార్యదర్శి మారం శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సయ్య, ఏఐటీఎఫ్ అద్యక్షుడు రవికుమార్, అశోక్, సాగర్‌గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షుడు పూదరి సాయి, డివిజన్ కార్యదర్శి పార్వతి సాయి, మండల కార్యదర్శి బాలు నాయక్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కుశ్నపల్లిలో ఇంటింటి లెప్రసీ సర్వే

*బెజ్జూర్,ప్రభాతవార్త :*



బెజ్జూర్ మండలంలోని కుశ్నపల్లి గ్రామంలో మంగళవారం లెప్రసి శాంపిల్ సర్వే కం. అసెస్మెంటన టీం హైదరాబాద్ వారు జిల్లా ప్రొగ్రా అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా 160 కుటుంబాలను పరిశీలించారు. అందులో ముగ్గురిని అనుమానిత లెప్రసీ వ్యాధిగ్రస్థులుగా గుర్తించినట్లు వారు తెలిపారు. వారికి లెప్రసీ వ్యాధి వల్ల వచ్చే ఇతర సమస్యలను గురించి మరియు నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డెపల్లి లావణ్య శ్రీనివాస్, డిపిఎంఒ రమేష్, హెచ్‌ఈఓ కోటేశ్వర్‌రావు, స్టేట్ టీం వెంకటేశ్వర చారి, సురేందర్, శ్రీనివాస్‌రెడ్డి, జోసెఫ్, హెచ్ఎ ధర్మారావు, ఏఎన్‌ఎంలు మీరా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

*బెజ్జూర్ ,ప్రభాతవార్త :*



బెజ్జూర్ మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సిడెం సకారాం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని ప్రజా సంక్షత్రుం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్నున్నదని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు బషరత్ ఖాన్, ఉప సర్పంచ్ అడ్డూరి రాజేష్, పార్టీ యూత్ అధ్యక్షులు నరేందర్‌గౌడ్, వార్డు సభ్యులు షౌకత్ అలీఖాన్ , నాయకులు చిప్పకుర్తి దేవాజి, తెలంగాణ జావీద్, జాహిద్ హుస్సేన్, పాషబాయ్, శెన్మక, షేకిల్ గంగాదర్, కేశవ్, మంజూర్ పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

*సిర్పూర్(టి) ,ప్రభాతవార్త :*



ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో జెండా ఆవిష్కరణ ఘనంగా చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్మన్ కార్ తుకారాం మండల కేంద్రంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ కిజార్ హుస్సేన్, సిర్పూర్ (టి) ఉప సర్పంచ్ తోట మహేష్, కార్యకర్తలు ఉమాజి, ప్రేమ్, సాగర్‌గౌడ్, దోని రవీందర్, కుందవార అశోక్, కిషోర్, చొక్కారం, బ్రహ్మయ్య, ఇఫత్, మారయ్య, శంకర్, బిక్షపతి, జునేత్, పుండలిక్, వెంకటేష్, మారుపతి, పిప్రె రాందాస్, ఫివర్‌కార్ సారగ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లీనరీ సభకు ఆదివాసీ బీఆర్ఎస్ నాయకులు దూరం

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
ఖానాపూర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్లీనరీ సభకు ఆదివాసీ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్లు దూరంగా ఉన్నట్లు వెల్లడించారు. గిరిజనుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే ఫండ్ కింద మంజూరైన నిధులను మండల బీఆర్ఎస్ నాయకులు పక్కదారి మళ్లిస్తున్నారని ఆదివాసీ బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. మండలంలో పది ఓట్లు కూడా లేని నాయకులు పెత్తనం చెలాయిస్తున్నారని, వారికే మండల పదవులు కట్టుబెట్టి ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఆదివాసీ నాయకులు పేర్కొన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ సైతం తమ సామాజిక వర్గానికి చెందిన నాయకులకు చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ బీఆర్ఎస్ నాయకులకు జరిగిన అన్యాయాలలను వివరించడానికి త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలువనున్నట్లు బీఆర్ఎస్ ఓ ఆదివాసీ ముఖ్య నాయకుడు వెల్లడించారు. ప్లీనరీ సభలకు ఆదివాసీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు దూరంగా ఉన్నట్లు ఆదివాసీ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

# గులాబీమయమైన వేదిక

**-బోథ్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ సమావేశం**
**-ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకి ఘన స్వాగతం**

**బోథ్, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర సాధనకై ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాడు ఉన్న పదవులకు రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్రం బాగు పడాలంటే తెలంగాణ రాష్ట్ర యువత బాగు పడాలంటే రాష్ట్రం రాక తప్పదు అనే ఉద్దేశ్యంతో ఏప్రిల్ 27,2001లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించి పల్లె పల్లెలో వాడవాడలో గూడ గూడల్లో తాండల్లో తెలంగాణ రాష్ట్ర కోసం ప్రచారం చేసి 14ఏండ్లు కష్టపడి సాధించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ రాష్ట్ర సమితి ఒక చరిత్రను సృష్టించింది. 22 ఏండ్ల బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళ వారం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా పండుగను నిర్వహించి అనంతరం శాసన సభ్యులు రాథోడ్ బాపురావు అధ్యక్షతన బోథ్ నియోజక వర్గ స్థాయి ప్రతినిధుల సభను ఏర్పాటు చేసి అన్ని మండలాల గ్రామాల నుంచి తాండాల నుంచి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. నాయకులు సభలో పలు తీర్మానాలను ప్రవేశ ఎట్టి బీఆర్ఎస్ పార్టీ ఈ 9ఏండ్లలో సాధించిన ప్రగతిపై చర్చించారు. రోజులు మారాలి, బతుకులు మారాలి, తెలంగాణ రావాలి అనే ఉద్దేశ్యంతో ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర సాధనలో భాగమయ్యారు. శాసన సభ్యులు రాథోడ్ బాపురావు మాట్లాడుతూ తాను ఉమ్మడి రాష్ట్రంలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన గ్రామాల్లో ఎక్కడ కూడా రోడ్లు లేక పోయేవి అని బడులు కూడా అంతంత మాత్రమే ఉండేవని





గుర్తు చేసుకున్నారు. తెలంగాణ వచ్చాకనే ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రోడ్లు భాగయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో బోథ్ నియోజక వర్గ మండల కన్వీనర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్లు, రైతు బంధు అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం

**-వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటలు**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కొన్ని గంటల పాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. మంగళవారం ఉదయం నుంచి ఎండ దంచికొట్టగా మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకొని మేఘాలు కమ్ముకొని వర్షం మొదలైంది. పలు మండలాల్లో , గ్రామాల్లో వడగండ్ల వాన భీబత్సవం సృష్టించింది. ఈ అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్నాయి. చేతికొచ్చిన పంట నేలపాలు కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. తలమడుగు మండల నుంచి డోర్లీలో లెవల్ బ్రిడ్జిలు ఉండడంతో ఈ భారీ వర్షానికి బ్రిడ్జిల నుంచి వర్షపునీరు పొంగిపొర్లాయి.

# ఐకేపీ వీఓఏలకు బీజేపీ నాయకుల మద్దతు

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో గత 9 రోజులుగా ఐకేపీ వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మెకు బీజేపీ మండల పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వీఓఏలతో వెట్టిచాకిరి చేయిస్తూ దానికి తగ్గట్టు జీతాలు ఇవ్వడం లేదన్నారు. వీఓఏ సమస్యలను పరిష్కరించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు సాబ్లే సంతోష్ సింగ్, సోలంకి ప్రశాంత్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బాక్రే లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంధం నవీన్, సీనియర్ నాయకులు తీగల నవీన్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం శంకర్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అనుపట్ల సంజీవ్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**- మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్**

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
ప్రజల సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ ఆరోపించారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలోలన అంజి, సకారాంతండా, మామిడిగూడలో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం



ప్రజలు సమ్మె పరిస్థితుల్లో లేరని, ప్రజల సమస్యలను పరిష్కరించకుండా బీఆర్ఎస్ సభలతో కాలయాపన చేస్తున్నారని, ఎక్కడ చూసినా నిరవధిక సమ్మెలే తప్పా అభివృద్ధి జాడ కనిపించడం లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే నియోజక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆరెల్లి రాజలింగు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ దీపక్‌సింగ్, షేకావత్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మోరే దిలీప్, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు రాజవర్దన్, నార్బాన్ పాల్గొన్నారు.

# మలేరియాపై అవగాహన

**జైనథ్, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జైనథ్ గ్రామంలో మలేరియా అవగాహన కార్యక్రమం, డ్రై డే యాక్టివిటీస్ చేపట్టారు. ఈకార్యక్రమానికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నయనతా, పంచాయతీ సెక్రటరీ ముజీబ్‌ఖాన్, వైద్య ఆరోగ్య సిబ్బంది, సూపర్‌వైజర్లు వేణు, సుశీల, ఏఎన్ఎంలు, జీఎన్ఎంలు, ఆశా వర్కర్లు హాజరయయ్యారు. డాక్టర్ నయనతా మలేరియా అవగాపన గురించి ప్రజలకు తెలిపారు. డ్రమ్ములలో నీటిని నిల్వ ఉంచకూడదు, నీటితో దోమలు తయారీలతో పాటు డెంగ్యూ రోగాలు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలకు వివరించారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# బ్రహ్మంగారి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న బలరాం జాదవ్

**బోథ్, ప్రభాతవార్త:**



మండలంలోని కన్నుగట్ట గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వార్షికోత్సవం, కళ్యాణోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వబ్రహ్మ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బలరాం మాట్లాడుతూ బ్రాహ్మంగారు భవిష్యత్ తరాల ఆలోచనాలను ముందుగానే వివరించిన గొప్ప మేధావి అని, అతను సత్యాన్వేషిగా ధర్మకర్తగా సమాజానికి ఎంతో సేవ చేశారన్నారు. బ్రహ్మంగారిని విశ్వ గురువుగా సంబోధిస్తారని కీర్తించారు. ఈఅవకాశం కల్పించిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు.

# నల్లటి రోడ్డు కాస్త తెల్లటి రోడ్డుగా మారింది

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



తలమడుగు మండలంలోని పలుచోట్ల వడగండ్ల వర్షం కురిసింది. మండలంలోని నందిగామ గ్రామంలోనైతే వడగండ్ల వాన తెల్లటి రాళ్లతో రహదారి మొత్తం నిండిపోయింది. ప్రతిసారి చిన్న చిన్న గాలులకు చెట్లకున్న పువ్వులు రోడ్డుపైన పడితే అందంగా కనబడుతాయో అలాగే మంగళవారం కురిసిన భారీ వడగండ్ల వర్షానికి నందిగామ గ్రామంలో రోడ్డుంతా రాళ్లతో నల్లటి రోడ్డు కాస్త తెల్లటి రోడ్డుగా అయిపోయింది.

# వీఓఏ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



వీఓఏ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్ అన్నారు. గత ఎనిమిది రోజులుగా తలమడుగు మండల కేంద్రంలో మంగళవారం రోజు వీఓఏలు చేస్తున్నన నిరవదిక సమ్మెకు బీఎస్పీ జిల్లా కమిటీ సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. వీఓఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు బహుజన సమాజ్ పార్టీ వీఓఏల పోరాటానికి మద్దతుగా ఉండి పోరాడుతుందనాన్నరు. కార్యక్రమంలో బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి మేస్రం జంగు బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌యాదవ్, జిల్లా మహిళా కన్వీనర్ ప్రేమల, ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షురాలు మేస్రం మీనా పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అనిల్ జాదవ్ హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సజన్, సర్పంచ్ పెంట వెంకటరమణ, మండల కన్వీనర్ శివారెడ్డి, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ దావుల భోజన్న, కిష్టాపూర్ సర్పంచ్ పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం

**-పార్టీ జిల్లా ఇంచార్జి**

**నారదాసు లక్ష్మణరావు**

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*





ఆప్ కీ బాత్ కిసాన్ సర్కార్ బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని పార్టీ జిల్లా ఇంచార్జి ,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు పునరుద్ఘాటించారు. జిల్లా కేంద్రంలోని తాటియా గార్డెన్‌లో ఎమ్మెల్యే ఆత్రం సక్కు అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల సభకు జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజు చేయడమే తమ పార్టీ లక్ష్యమని అన్నారు. దాని కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కృషిచేస్తున్నారని గుర్తు చేశారు. ప్లీనరీ సభలలో పార్టీ పుట్టుక ఆవిర్భావం అభివృద్ధి గురించి చర్చించాలని 2001లో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం ఒక చరిత్ర అని అన్నారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలు, ఆంధ్ర పానలకు దోపిడి నివారణ కోసం తెలంగాణ సాధన అ్యంత ఆవశ్యకమైందన్నారు. తెలంగాణ సాధన తర్వాత గత ప్రభుత్వాలు అందించని 24 గంటల విద్యుత్, సాగునీరు,పెన్షన్స్‌తో పాటు అనేక రకాల సంక్షేమ పథకాలు అందించామన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపి పార్టీలు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు పూర్తిగా రద్దు చేస్తారని జోస్యం చెప్పారు. తెలంగాణకు శ్రీరామరక్ష బీఆర్ఎస్ పార్టీ అని దీనికి నిదర్శనమే మహారాష్ట్రంలో నిర్వహించిన సభకు వేల సంఖ్యంలో ప్రజలు హాజరు కావడం అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి మాట్లాడుతూ బీజేపి పార్టీ సామాజిక మాధ్యమాల్లో పెడుతున్న పోస్టులకు తిప్పి కొట్టాలన్నారు. తమ పార్టీ గత తొమ్మిది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధికి క్షేత్రస్థాయిలోకి తీసుకెళాల్సి ఇన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని రానున్న రోజుల్లో ప్రతీ ఒక్కరుకి అవకాశం వస్తుందని ఎరువు కూడా నిరాశపడకూడదన్నారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ తెంలగాణ అభివృద్ధికి బీజేపి పార్టీ అడ్డుపడడానికి ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు అభివృద్ధితోనే సమాధానం చెప్పాలని సూచించారు. తమ పార్టీ వమాటాలు చెప్పే పార్టీ కాదని చేతులు చేసే పార్టీ అని నిరూపించాలన్నారు. ప్రతినిధుల సభ సందర్భంగా మొత్తం 23 తీర్మాణాలను ప్రవేశపెట్టి వాటిన ఆమోదింప చేశారు. అంతకు ముందు జిల్లా కంద్రంలోని ప్రయాణ ప్రాంగణం ముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి సభస్థలి ముందుఏర్పాటు చేసి అమరవీరుల స్తూపానికి నివాళురల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు, జడ్పీటిసిలు నాగేశ్వర్‌రావు, సంతోష్‌కుమార్, అంజయ్‌కుమార్, దృపతాబాయి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడోసారి అధికారం భారాసాదే

**- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్**

**- నియోజకవర్గ ప్లీనరీకి తరలివచ్చిన జనం**

**- పాల్గొన్న 8 మండలాల ప్రజాప్రతినిధులు**

*ఖానాపూర్, ప్రభాతవార్త :*

ఖానాపూర్ నియోజకవర్గంలో పల్లె, పట్నం అనే తేడా లేకుండా పండుగ వాతావరణంలో గ్రామ గ్రామాన బీఆర్ఎస్ జెండా వేడుకను నిర్వహించారు. టీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఖానాపూర్ నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఖానాపూర్ ఎమ్మెల్యే ఆజ్మీర రేఖానాయక్ హాజరై మాట్లాడారు. గ్రామాల్లో వీధివీదిన సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్య లేకుండా , మిషన్ భగీరథ నీళ్లతో ప్రతీ గ్రామాలు సుందరంగా తీర్చిదిద్దిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే అనానరు. మన తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలుతో తెలంగాణ సమగ్ర అభివృద్ధిలో పనిచేస్తుందన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని అన్నారు. నిరంతరం కరెంటు సరఫరాతఓ రైతులకు కరెంటు, సాగునీటి కష్టాలు తీరాయన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వ్యవసాయం, రైతు సంక్షేమం సామాజిక భద్రత వివిధ రకాల పెన్షన్లు, బీసీ సంక్షేమం, గిరిజన సంక్షేమం మహిళల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. విద్యా, వైద్యం, ఉపాధి



కల్పన, పల్లె, పట్టణ ప్రగతి, సీఎం కేసీఆర్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్, పుప్పాల శంకర్, రాము నాయక్, నియోజకవర్గంలోనఇ ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దండం పెట్టి చెబుతున్నాం...తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయండి

*సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :*

దండం పెట్టి చెబుతున్నామని తడిసిన దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రబాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఆది శ్రీనివాస్ ఆద్వర్యంలో పొన్నం ప్రబాకర్ తదితరులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. తడిసిన దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల పరిహారం ఇప్పించాలని కోరారు. అనంతరం ఆది శ్రీనివాస్‌తో కలిసి పొన్నం ప్రబాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం మూలంగానే కొనుగోలు కేంద్రాలలో గత పక్షం రోజులుగా దాన్యం కుప్పలు ఉండడంతో వర్షానికి తడిచిపోయిందన్నారు. తక్షణమే తడిసిన దాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వడగండ్ల వర్షానికి జిల్లాలో మామిడి, మిర్చి, నువ్వులు, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయ శాఖ అదికారులు చొరవ చూపి నష్ట పరిహారం అందించే విదంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఆత్మీయ సమ్మేళనాలకు, ఆవిర్భావ సమావేశాలపై ఉన్న ప్రేమ నాయకులకు రైతులపై లేదని విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తడిసిన దాన్యాన్ని మొత్తం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతోనే కుప్పలుగా పోసిన దాన్యం తడిసిందని పెర్కోన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు కూడ ఎక్కడ కొనుగోలు కేంద్రాలు ప్రారంబం కాలేదని తెలిపారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా కిసాన్ సెల్



అద్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ అద్యక్షులు ఆకునూరి బాల్‌రాజు, జిల్లా బీసీ సెల్ అద్యక్షులు కూస రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు సూర దేవరాజ్, నాయకులు సద్ది లక్ష్మన్, జడ్పిటిసి నాగం కుమార్, మండల అద్యక్షులు దొమ్మాట నర్సయ్య, పిల్ల కనుకయ్య, ఫిరోజ్‌పాషా, హమీద్, సాగరం వెంకటస్వామి, వకులాభరణం శ్రీనివాస్, ఏల్ల బోల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి, మొక్కజొన్న కు నష్టపరిహారం అందించాలని ఐలయ్య డిమాండ్

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి, అలాగే మొక్కజొన్న పంటలకు ఎకరానికి 30వేల రూపాయలను పంట నష్టపరిహారం రైతులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో ఐలయ్య యాదవ్ రైతులతో కలిసి దెబ్బతిన్న వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఆరుగాలం కష్టపడి వరి పొలాలకు మందులు కొట్టి పంట చేతికొచ్చే సమయం ప్రకృతి వైపరీత్యం వలన వరి పంట, మొక్కజొన్న పంటలు దెబ్బతినడం రైతులకు చాలా నష్టం జరిగిందని, రాష్ట్రంలో పరిపాలించే ప్రతి ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వం అనే గొప్పలు చెప్పడమే కాదు, రైతులకు నష్టం జరిగే సమయంలో ఆదుకునే ప్రభుత్వమే నిజమైన రైతు ప్రభుత్వం అని అన్నారు. వెంటనే ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి అధికారులతో పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గుండేటి మహేందర్, మనోహార్, శ్రీనివాస్, ఈద మహేందర్, రాజయ్య, ఐలయ్య, తుమ్మల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం

*మంథని - ప్రభాతవార్త*



మంథని ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రజలు ఆరీ ్టసీ బస్సుల కోసం ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం అదేవిధంగా సలహాల కోసం నేడు బుధవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని చేపట్టినట్లు డిఎం శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు 9959225923 నంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాని ్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా ఆదిశంకరాచార్యల జయంతి ఉత్సవాలు

*మంథని - ప్రభాతవార్త*



ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాలను మంగళవారం మంథనిలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీశీలేశ్వర, సిద్దేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణలో ఈ వేడుకలను నిర్వహించారు. 1968లో లోకే గారి పెద్దరామన్న ఇక్కడ ఆదిశంకరాచార్యుల విగ్రహాని ప్రతిష్ఠించారు. 1960లో సన్యాసం తీసుకున్న అనంతరం ఆయన దైవసేవకే తన జీవితాన్ని అంకితం చేశారు. ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాలు మొదటిసారిగా ఈ దేవాలంయలో లోకే పెద్దరామన్న మనుమలు లోకే సుధాకర్, రాధకృష్ణ, మనోహార్, శరత్ (శ్రీధర్) నిర్వహించ తలపెట్టారు. ఈ దేవాలయంలో ఆనాదిగా శీలేశ్వర, సిద్దేశ్వర స్వాములతో పాటు ఆదిశంకరాచారు ్యల వారికి కూడ ప్రతినిత్య పూజలు నిర్వహిస్తారు. శంకరాచార్యుల జయంతని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రి శోబయాత్రను నిర్వహించారు.

## గ్రామ గ్రామాన బిఆర్ఎస్ జెండాల ఆవిష్కరణ

*చందుర్తి, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు మంగళవారం చందుర్తి మండలంలో గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ జెండాలను మంగళవారం ఆవిష్కరించారు. చందుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. మిగతా గ్రామాల్లో గ్రామశాఖ అధ్యక్షులు జెండాలను ఎగురవేశారు.

# ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

**-సంక్షేమ పథకాలు అమలులో తెలంగాణ మించని రాష్ట్రం లేదు**
**-ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

హాజీపూర్, ప్రభాతవార్త

ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాన ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్దకు వెళ్లి ధాన్యాన్ని కొంటుందని మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని నంనూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ పాటు సాగునీటిని ఇచ్చామని అన్నారు. నియోజక వర్గంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు, గూడెం లిఫ్ట్, ముల్కల్ల ర్యాలీ ప్రాజెక్టు, చెళ్ళంపెట ప్రాజెక్టుల ద్వారా సకాలంలో సాగు నీరు అంది పంటలు పండి నియోజకవర్గం సస్యశ్యామలంగా మారుతుందన్నారు. హాజీపూర్ మండలంలో 80కోట్ల 50లక్షల రూపాయలతో మరొక్క కొత్త లిఫ్ట్ మంజురైందని తెలిపారు. తెలంగాణ రైతాంగం కేసిఆర్‌కు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో మాట్లాడుతూ రేపు జరగబోయే బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 10గంటలకు సమావేశ



ప్రారంభం కానుందని, ఈ సమావేశానికి నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అనుబంధ కమిటీల నాయకులు తప్పక హాజరుకావాలన్నారు. మంగళవారం ఉదయం 8గంటలకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించి, అనంతరం వేంపల్లి గ్రామంలోని పద్మావతి గార్డెన్‌లో జరగబోయే సమావేశానికి ఉదయం 8గంటల 30 నిమిషాలలోపు ర్యాలీగా బయలుదే రారాన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు దొమ్మటి బాపు, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఒడ్డె శ్రీనివాస్, నాయకులు లగిషెట్టి రాజయ్య, బేర పోచయ్య, అత్తె తిరుపతి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజాపోరు యాత్ర

**-స్వాగతం పలికిన ఒగ్గు డోలు కళాకారులు**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

కన్నెపల్లి మండలం జనాకపూరులో ప్రజా పోరు యాత్ర ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు ప్రజాపోరు యాత్రకు నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ నేతృత్వంలో ఆరవ రోజు కొనసాగుతుంది. వీరితో పాటు ప్రజా పోరు యాత్ర దళసభ్యులు దాగం మల్లేష్, గుండా చంద్ర మాణిక్యం, అందే పురుషోత్తం సాలిగామ సంతోష్, బియ్యాల ఉపేందర్, అక్కపల్లి బాపు, రత్నం రాజాం, వీరి ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర కొనసాగుతుంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఐ చేస్తున్న ప్రజా పోరు యాత్రను ప్రజలు ఆదరించాలని కోరారు. దేశంలో బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజేపికి వ్యతిరేకంగా చేస్తున్న ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయండి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోడు



వ్యవసాయం చేసుకుంటున్న రైతలకు హక్కు పత్రాలు ఇవ్వాలి బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి గోదావరి నీరు అందించాలి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశలు కల్పించాలి, ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలి, అర్హులైన వారందరికి తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి, జిల్లా సమితి సభ్యులు బొంతల లక్ష్మీనారాయణ, మిరియాల రాజేశ్వరరావు, దేవి పోచన్న కనుకుంట్ల సన్నీ గౌడ్, మొగిలి లక్ష్మణ్, దొడ్డిపట్ల రవీందర్ పార్టీ ప్రజాసంఘాల నాయకులు సారంగపాని, క్యాతరాజు ప్రభాకర్, శీలం చంద్రయ్య, లచ్చి రెడ్డి, రవికిరణ్, మహేష్, ఒగ్గు డోలు కళాకారులు ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీలో హౌస్ కీపింగ్ కార్మికుల నిరసన

ముధోల్, ప్రభాతవార్త :



ప్రతీనెల అందించే జీతం డబ్బులు, పిఎఫ్,ఈఎస్ఐ డబ్బులు అడిగితే బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ సుమారు 200 మంది హౌస్‌కీపింగ్ కార్మికులు బాసర ట్రిపుల్ ఐటి ప్రధాన ద్వారం వద్ద తమకు పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించాలని నిరసన వ్యక్తం చేశారు. సుమారు మూడు గంటల పాటు బాసర ట్రిపుల్ ఐటీలో విధులను మానేసి శాంతియుతంగా నిరసన తెలిపారు. నిరసన తెలిపినందుకు ఐదుగురు సిబ్బందిని బహిష్కరించి, విధులకు రావద్దని మెమో జారీచేశారు. సోమవారం విధుల్లోకి రాగానే సెక్యూరిటీ సిబ్బంది ఆపివేయడంతో ఐదుగురు సిబ్బందిని బహిష్కరించవద్దని తమ న్యాయపరమైన డిమాండ్లను అడిగినందుకు బహిష్కరిస్తారా అంటూ విధులను బహిష్కరించి త్రిపుల్ ఐటీ ప్రధాన ద్వారం ముందు శాంతియుత నిరసన తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి సభను విజయవంతం చేయాలి

**- ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి**

ముధోల్, ప్రభాతవార్త :



బీఆర్ఎస్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు మంగళవారం రోజు చేపట్టనున్న ముధోల్ నియోజకవర్గస్తాయి బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని సోమవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు ఉదయం 9 గంటలకు పార్టీ జెండాలను ఎగురవేయాలని అన్నారు. అనంతరం భైంసా పట్టణ కేంద్రంలోనఇ గౌరీశంకర్ గార్డెన్‌లో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ ప్రతినిధుల సభా సమావేశానికి చేరుకోవాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం తదితర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, సింగిల్‌విండో చైర్మెన్‌లు, మార్కెట్ కమిటి చైర్మెన్లు, డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, సోషల్ మీడియా ఇంచార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## ఐకేపీ కస్టమ్ హైరింగ్ సెంటర్ ట్రాక్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

తాంసి, ప్రభాతవార్త:

తాంసి, తలమడుగు, భీంపూర్ మండలం ఐకేపీ సెంటర్ల ద్వారా మహిళ



సమాఖ్య ట్రాక్టర్లను సోమవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా ఈ రోజు అందించిన ట్రాక్టర్లను అభివృద్ధి పథంలో నడిపించి వచ్చిన లాభాలను పొదుపు చేసి మంచి పనుల్లో వాడాలన్నారు. అలాగే భీంపూర్ మండల సమాఖ్య 371 సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కింద రూ. 17,25,000, తాంసి మండల సమాఖ్య సంఘాలకు రూ.24,73,000, అలాగే తలమడుగు మండల సమాఖ్య సంఘాలకు రూ.48,08,000ల చెక్కులను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రఘు, మండల కన్వీనర్లు వెంకటేష్; అరుణ్, నాగయ్య, అధికార ప్రతినిధి మొట్టే కిరణ్, సర్పంచ్ కృష్ణ, వెంకన్న, పీఏసీఎస్ చైర్మణ్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ ధనుంజయ్, నాయకులు ప్రకాష్, దాసుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**- జనశిక్షణ సంస్థ డైరెక్టర్ శ్యామల**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మహిళలు ఉచితంగా అందించే వృత్తి శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జన శిక్షణ సంస్థ డైరెక్టర్ ఎం. శ్యామల అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ సర్పంచ్ గాంధారి అధ్యక్షతన ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన ఉచిత బ్యూటిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా డైరెక్టర్ ఎం. శ్యామల మాట్లాడుతూ బ్యూటిషన్ టైలరింగ్ నేర్చుకోవడం వలన కలిగే లాభాల గురించి వివరించారు. సర్పంచ్ గాంధారి మాట్లాడుతూ కుటుంబ ఆర్థిక పోషణలో మహిళలు కూడా కీలక పాత్ర పోషించాలని అప్పుడే సరైన గౌరవం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ఇచ్చే శిక్షణలు ఉపయోకరంగా ఉంటాయని ప్రతి రోజు తరగతులకు హాజరై మంచి శిక్షణ తీసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ఆశ, ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజన్న, అసిస్టెంట్ ప్రోగ్రాం అఫీసర్ సంతోష్, సదానంద్, బ్యూటీషన్ టీచర్ దుర్గా, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి**

సారంగాపూర్, ప్రభాతవార్త :

ప్రతీ ఒక్కరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండలంలోని యాకర్ పల్లె గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం రోజు గ్రామ సర్పంచ్ రమణ యాదవ్‌తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని అంధత్వ రహిత రాష్ట్రంగా ఏర్పాటుచేసేందుకు సీఎం కేసీఆర్ ఉచిత కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టారని, కంటి పరీక్షలు చేసుకుని కంటి చూపును మెరుగుపర్చుకోవాలని గ్రామస్థులకు సూచించారకు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సరోజ, గ్రామ ఉప సర్పంచ్ సాయేంధర్, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ మాధవరావు, వెంకట్‌రెడ్డి, వైద్యులు వేదవ్యాస్, అలీ, సూపర్‌వైజర్ కృష్ణమోహన్‌గౌడ్, సరస్వతి, హెల్త్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మండల ప్రజా ప్రతినిధులకు ఎలక్షన్ ఫారములపై అవగాహన కల్పించిన తహసీల్దార్

సిర్పూర్ (టి),ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిర్పూర్ (టి) మండలంలోని పలు రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో సోమవారం రోజున స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమావేశపరిచి తహసీల్దార్ రియాజ్అలీ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన నూతన ఎలక్షన్ ఫారములు 6,6బి,7,8లపై నూతన ఎలక్షన్ కార్డు లేని వారికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ యువతకు తమ ఓటు హక్కును తన బాధ్యత నిర్వహించి చైతన్య వంతంగా వినియోగించుకోవాలని ప్రజా స్వామ్యంలో అత్యధిక సంఖ్యలో యువతకు ఉందని కొత్తగా ఎరవైనా ఉంటే ఫారం 6,7,8లలో ఓటరు నమోదు చేసుకోవచ్చని ఇప్పటికైనా ఓటర్ లిస్ట్‌లో ఉన్నవారు తమ ఓటర్ లిస్టులో తప్పులు ఉంటే సరి చేసుకోవచ్చని మండలంలోని ఎవరైనా అప్లై చేసుకోవచ్చని ఓటరు నమోదు చేసుకొని ఓటరు జాబితాలో పేర్లు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మండల కోఆప్షన్ సభ్యులు, సయ్యద్ కిజర్ హుస్సేన్, గ్రంథాలయ డైరెక్టర్ నీరటి సత్యనారాయణ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ షకీల్, ఎంపిటిసి సోయల్, హైమద్, బీజేపి, కిసాన్, మోర్చా జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పారెస్ట్ నర్సరీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :




కుమ్రం భీం జిల్లాలోని ఫారెస్టు నర్సరీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట నర్సరీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే, అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయికు వేరు వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ మాట్లాడుతూ జిల్లాలోని ఫారెస్టు నర్సరీలో పని చేస్తున్న కూలీలకు రోజువారి కూలీ రేట్లు రూ. 600 వరకు పెంచాలని డిమాండ్‌చేశారు. జిల్లాలో ఉన్న ఫారెస్టు నర్సరీలో అనేక సంవత్సరాలుగా కార్మికులు పనిచేస్తున్నారని, వీరంతా కూడా చాలీచాల వేతనాలు తీసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకోవడంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నర్సరీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దివాకర్, ఉపాధ్యాక్షుడు పిడుగు శంకర్, సుదాకర్, నాయకులు ఆనంద్, సంఘమిత్ర, కౌసల్య,మాయ, సుజాత,సుధాకర్,యశోధ, ప్రమిలీ, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభను జయప్రదం చేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఈనెల 25న నిర్మల్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభను జయప్రదం చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతీ నియోజక వర్గంలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో 25వ తేదిన ఉదయం 10 గంటలలోపు పండుగ వాతావరణంల పార్టీ జెండాలను ఎగురవేయాలన్నారు. జెండా పండుగ కార్యక్రమాన్ని ముగించుకుని ఉదయం 10.30 గంటల కల్లా నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యాగార్డెన్‌లో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ ప్రతినిధుల సభ సమావేశ స్థలికి చేరుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పార్టీ తరపున చేపట్టిన కార్యక్రమాలన్నిటిని విస్తృతంగా చర్చించడంతోపాటు వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలతో మాట్లాడుతామని చెప్పారు. గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షులు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్‌విండో చైర్మెన్‌లు, మార్కెట్ కమిటి చైర్మెన్‌లు, డైరెక్టర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, జడ్పి చైర్మెన్లు, పురపాలికల కౌన్సిలర్లు, పురపాలక సంఘాల చైర్‌పర్సన్‌లు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు , కార్పోరేషన్ చైర్మెన్లు, మాజీ ఎమ్మెల్యేలు, జడ్పి చైర్మెన్లు, సీనియర్ నాయకులంతా సమావేశాల్లో పాల్గొనేలా సమన్వయం చేసుకోవాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే నా లక్ష్యం

**- కమాన్‌పూర్ మండల అధ్యక్షునిగా వైనాల రాజు ఎన్నిక**

ముత్తారం (కమాన్‌పూర్), ప్రభాతవార్త.

కమాన్‌పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే నా లక్ష్యమని కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వైనాల రాజు అన్నారు. కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేసినందుకు ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ సోమవారం నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వైనాల రాజు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి తనకు కమాన్‌పూర్ మండల అధ్యక్ష పదవీకి కృషి చేసిన తొట్ల తిరుపతి యాదవ్‌తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐకెపీ వీవోఏలను ప్రభుత్వం గుర్తించాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఐకెపి వివోఏలు సోమవారం రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. వీవోఏలు చేపట్టిన నిరసన



కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్, సిపిఐ ఎంఎల్ సంఘ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ది పథంలో నడిపిస్తున్న వీవోఏలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. వీవోఏలకు కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని, పీఆర్సీ అమలు చేయాలని, ప్రమాదభీమా 20 లక్షలు చెల్లించాలని, ఆరోగ్యభీమా 10 లక్షలు కల్పించాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతీనెల వేతనాలు వివోఏల వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని, వివోఏలపైన మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్‌హెచ్‌లకు విఎస్ఆర్, అభయహస్తం డబ్బులు చెల్లంచాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషణ్ కల్పించాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు వారు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీవోఏల జిల్లా కార్యదర్శి సాయన్న, పోశెట్టి, స్రవంతి, నర్సయ్య, ప్రవీణ్, గోదావరి, సునీత, లక్ష్మి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జూపల్లి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని దుబ్బపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గర్రెపల్లి సింగల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ శ్రావణ్, ఉప సర్పంచ్ రేకుల లలితమ్మ గోపాల్ రెడ్డి, ఎంపిటిసి ఎర్రం విజయ రమణారెడ్డి, వార్డు మెంబర్స్ పల్లె బుచ్చిరెడ్డి, పెండ్యాల అంజలి రామ్ రెడ్డి, గ్రామ రైతులున్నారు.

# అకాల వర్షాలతో అన్నదాతకు తీవ్ర నష్టం

దహెగాం,ప్రభాతవార్త :



దహెగాం మండలంలో ఆదివారం కురిసిన వడగళ్ల వర్షానికి, వేగంతో కూడిన గాలులకు మండలంలోని రైతుల పంట నష్టం భారీగా జరిగిన రైతుకు కన్నీరు మిగిల్చింది. ప్రభుత్వం నుండి సహాయ అందే విధంగా కృషిచేయాలని రైతులు వ్యవసాయ అధికారులను కోరారు. ఏఈఓ సుస్మిత మాట్లాడుతూ జరిగిన నష్టానికి ప్రభుత్వం నుండి సహాయం అదే విధంగా వ్యవసాయ ఉన్నతాధికారులు తెలిజేస్తాయని ఏఈఓ అన్నారు. వారి వెంట రైతులు ఉన్నారు.

# ఈనెల 25న నిరుద్యోగ యువత కోసం మెగా జాబ్ మేళా

**... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

ఆసిఫాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త :

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈనెల 25వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో 40కు పైగా ప్రైవేట్ కంపెనీలలో 3,500 పైగా ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుందని, హ్యాపీ మొబైల్స్,హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బీఐ కార్డ్స్, అపోలో ఫార్మసీ, డిమార్ట్,రిలియన్స్ జియో మార్ట్, ముత్తూట్ గ్రూప్ తదితర కంపెనీలలో ఉగ్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి,అర్హత గల నిరుద్యోగ యువతీ యువకులు ఈనెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లా కేంద్రంలో కోర్టు ఎదురుగా గల జిల్లా బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు తమ విద్యార్హత ధృవపత్రాలు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతిని తీసుకొని హాజరుకావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# నిరుద్యోగ యువత కోసం మెగా జాబ్‌మేళా

దహెగాం ,ప్రభాతవార్త :

జిల్లాలోని నిరుద్యోగ యువతీ,యువకుల కోసం మెగా జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని దహెగాం ఎంపీడీఓ రాజేశ్వర్‌గౌడ్ తెలిపారు. ఈ జాబ్ మేళాకు 50 కంపెనీల యాజమాన్యాలు వస్తున్నాయని అన్నారు. దహెగాం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, గ్రామ సర్పంచ్‌లు గ్రామంలోని నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లాలో నిర్వహించే మెగా జాబ్‌మేళాకు పంపే విధంగా కృషిచేయాలని అన్నారు. ఉదయం 9 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకునే విధంగా చూడాలన్నారు. మధ్యాహ్నం భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ గ్రామంలో టాంటాం వేయించాలన్నారు.

# ఎస్ఆర్ఎస్‌పి కెనాల్‌ను పరిశీలించిన అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని మచ్చుపేట, లక్కారం, పోతారం, మైదంబండ, హరిపురం, కేశనపల్లి, ముత్తారం, అడవీ శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి, సీతంపేట, ఇప్పల్లపల్లి గ్రామాలకు సంబంధించిన ఎస్ఆర్ఎస్‌పి కెనాల్‌ను అధికారులు సోమవారం పరిశీలించారు. ఈజిఎస్‌లో భాగంగా కెనాల్ కాలువల వద్ద మొక్కలు నాటేందుకు అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఇఇ రాజేంద్ర నాథ్, ఎఇ సంయోద్దీన్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపీవో బైరి వేణు మాధవ్, ఈజిఎస్ ఇసి రాజేశం, ఎపిఓ దయామణి, టెక్నికల్ అసిస్టెంట్ ఓంకార్ తదితరులున్నారు.